చాకలి ఐలమ్మకు నివాళి



ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తుడుందెబ్బ నాయకులు

- ఘనంగా వర్ధంతి

ఆదిలాబాద్‌రూరల్: తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ఎదుట గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్, అధికార ప్రతినిధి నక్క రాందాస్ మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కనబర్చిన ధైర్యసాహసాలను కొనియాడారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరు స్వామి, డివిజన్ అధ్యక్షుడు గజ్జల విలాస్, జిల్లా కార్యదర్శి తారా రవికుమార్, నాయకులు సంజయ్, రాములు పాల్గొన్నారు.

- ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో రిమ్స్ ఎదుట గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు గోడం గణేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవ్, జిల్లా ప్రచార కార్యదర్శి మనోజ్, పట్టణ అధ్యక్షుడు ప్రకాశ్, మావల మండల అధ్యక్షుడు ఆత్రం తణపతి, ప్రధాన కార్యదర్శి ముకుంద్‌రావ్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ, గ్రంథాలయ కార్యాలయాల్లో, పార్టీల ఆఫీసుల్లో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, ఉప సర్పంచ్ తహరే గణేశ్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, చాకలి ఐలమ్మ సంఘం మండల అధ్యక్షుడు చిక్కల్‌వార్ గజానంద్, బీఎస్పీ, బీఆర్ఎస్ నాయకులు కోరెంగా సుంకరరావ్, సోయం రాందాస్, పెందోర్ అంకుష్, సుఫీయన్, దేవ్‌పూజే మారుతి, గాయక్‌వాడ్ భారత్ ఉన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు డుబ్బుల చంద్రశేఖర్, జనార్దన్, మైస భోజన్న, చట్ల ఉత్తం, అజయ్, శ్రీనివాస్, మహేందర్‌గౌడ్, కృష్ణ, విక్రమ్, షఫీ, సాయికుమార్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలో ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇచ్చోడ రజక సంఘం అధ్యక్షుడు అరుగుల గణేశ్, ప్రధాన కార్యదర్శి నారాయణ, కోశాధికారి గంగాధర్, అరుగుల శేఖర్, పోతన్న, భూమన్న, దేవరజ్, ప్రవీణ్, కృష్ణ, రవి, దేవన్న, రాజు పాల్గొన్నారు.

తలమడుగు: మండలకేంద్రంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ ఎలుగు చంటి, చాకలి సంఘం అధ్యక్షుడు లింగన్న, ఉపాధ్యక్షులు దత్తు, ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, విజయ్ శివన్న, స్వామి, గంగన్న, పొచ్చన్న దీపక్ ఉన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్‌తోపాటు దంతన్‌పల్లిలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు మరికంటి నారాయణ, అశోక్, మాజీ సర్పంచ్ తిరుపతి, సుగుణ, రామారావు, రాందాస్, లింగాగౌడ్, వెంకటేశ్, విజయ్, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు. దంతన్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, గ్రామ అధ్యక్షుడు సులేమాన్ యాఫై, నవీన్, పాలసాని శ్రీనివాస్, సత్యం డోల్కలా యేసు, మొయినొద్దీన్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామంలో సర్పంచ్ అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. రజక సంఘం గ్రామ అధ్యక్షుడు నేరెళ్ల శేఖర్, జంగంపెల్లి రమేశ్, సిర్ర రమణ, మెట్‌పెల్లి గంగయ్య, సిర్ర దశరథ్, జంగంపెల్లి సర్వేష్, శ్రీనివాస్, నిమ్మల భూమన్న, సిర్ర గంగయ్య, జంగంపెల్లి లచ్చన్న, రాజు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. సర్పంచ్ సురేందర్, కట్ట భూమేష్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



బోథ్: నివాళులర్పిస్తున్న సభ్యులు, సర్పంచ్



తలమడుగు: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



ఉట్నూర్ మండలం దంతన్‌పల్లిలో..



ఇచ్చోడ: నినాదాలు చేస్తున్న నాయకులు



బజార్‌హత్నూర్: నివాళులర్పిస్తున్న నేతలు



నేరడిగొండ: చిత్రపటానికి పూలమాల వేస్తూ..

క్లుప్తంగా

ప్రెషర్ కుక్కర్ల పంపిణీ



మహిళకు కుక్కర్‌ను అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని పార్టీ రాష్ట్ర నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని జైజవాన్‌నగర్, క్రాంతినగర్ వార్డుల్లో తన కేఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా పలువురు మహిళలకు ప్రెషర్ కుక్కర్లు పంపిణీ చేశారు. ప్రజలకు సేవ చేయాలనే ఏకైక లక్ష్యంతోనే తన ఫౌండేషన్ ద్వారా వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంతోష్‌రావు, షకీల్, కిజర్‌పాషా, మీరాబాయి, సులోచన, రవి పాల్గొన్నారు.

బోథ్ డివిజన్ కోసం దీక్ష



దీక్షలో కూర్చున్న రెడ్డి సంఘం సభ్యులు

బోథ్: బోథ్‌ను డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం దీక్ష చేపట్టారు. కాగా దీక్షలు 57వ రోజుకు చేరుకున్నాయి. మండల కేంద్రంలో డప్పువాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్ష చేపట్టారు. వీరికి పలువురు సంఘీభావం ప్రకటించారు.

'ప్రజల అర్జీలపై పట్టింపు లేదు'



మాట్లాడుతున్న మల్యాల మనోజ్

ఆదిలాబాద్‌రూరల్: కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదు విభాగంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ ఆరోపించారు. జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్జీలను శాఖల అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నక్క రాందాస్, జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, నాయకులు తార రవికుమార్, ముక్కెర అశోక్, గజ్జెల విలాస్, బీసీ సంఘం నేతలు సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న అసోసియేషన్ సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని న్యూహౌజింగ్ బోర్డులోని న్యూ అగ్రజా టౌన్‌షిప్‌లో మౌలిక వసతులు కల్పించాలని అగ్రజా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యుత్, డ్రెయినేజ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం, వాటర్ ట్యాంక్ తదితర సౌకర్యాలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసి పూర్తి డబ్బులు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నాయబ్ తహసీల్దార్‌ను నియమించాలన్నారు. మూడు నెలల తర్వాత డబ్బులు చెల్లించిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి జలంధర్‌రెడ్డి, సభ్యులు నర్సింగ్‌రావ్, క్రిష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



సన్మానిస్తున్న సంఘ నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పవార్ వినోద్‌కుమార్‌ను ఉట్నూర్ సాహితీ వేదిక, బంజారా రచయితల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సన్మానించారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పవార్ వినోద్‌కుమార్‌ని శాలువాలతో సత్కరించారు. ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీంరావు ఆయన్ను అభినందించారు. జాదవ్ బంకట్‌లాల్, ఇందల్‌సింగ్, ఆత్రం మోతీరాం, మురళీ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మావల మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో బీఆర్ఎస్ హయాంలో చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సర్పంచ్ ప్రమీల రాజేశ్వర్, జెడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, నాయకులు ఏవన్, రాజన్న, సాజిదొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాల అభివృద్ధే ధ్యేయం

ఆదిలాబాద్‌రూరల్: అన్ని కులాల అన్ని కులాల అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని ఎస్టీయూ భవనంలో ఆదివారం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్ల రవీందర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. పిట్టల రవీందర్, బొజ్జ నారాయణ, శివయ్య, సత్యనారాయణ, దారవేణి రాము, రవి, బొజ్జ సంతోష్, బుట్టి శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జోగు రామన్న

మున్సిపల్ కార్యాలయ భవనం ప్రారంభం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్‌లో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే జోగు రామన్న ఆదివారం ప్రారంభించారు. అంతకు ముందు హిందూ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ ధర్మాల ప్రకారంగా కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. తొలుత వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ నిర్వహించిన హోమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రార్థనలకు హాజరైన మత పెద్దలను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాన్ని అందుకున్నారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కమిషనర్ శైలజ, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, కౌన్సిలర్లు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జోగు రామన్న దంపతులు, చైర్మన్, కమిషనర్

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తు చేస్తున్న జెడ్పీటీసీ అర్క పుష్పలత

ఇంద్రవెల్లి: బీజేపీ ఖానాపూర్ ఎమ్మెల్యే టికెట్ కోసం జెడ్పీటీసీ అర్క పుష్పలత దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. అంతకుముందు భాగ్యలక్ష్మి అమ్మ వారి ఆలయంలో పూజలు చేశారు. నాయకులు ఆరెల్లి రాజలింగు, రాథోడ్ భీంరావ్, మస్కే రాజువర్ధన్, విక్రమ్, రాము తదితరులు ఉన్నారు.



దరఖాస్తు ఫారాన్ని అందజేస్తున్న శంకర్

బోథ్ నుంచి శంకర్ దరఖాస్తు..

నేరడిగొండ: బీజేపీ బోథ్ అసెంబ్లీ టికెట్ కోసం రోల్‌మామడ గ్రామ వాసి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్ దరఖాస్తు చేసుకున్నారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో శనివారం దరఖాస్తు ఫారాన్ని కార్యాలయ కార్యదర్శి డాక్టర్ ఉమాశంకర్‌కు అందజేశారు.

గర్భిణులు, బాలింతలకు భరోసా

- గ్రామాల్లో వైద్య శిబిరాలు
- ప్రతీ సోమవారం సబ్‌సెంటర్ల వారీగా టెస్టులు
- అందుబాటులోకి 102 వాహనం

జైనథ్: ఒకప్పుడు గర్భిణులు, బాలింతలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి. గ్రామాల్లో పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లు ఉన్నప్పటికి అవసరమయ్యే పరీక్షలు, స్కానింగ్ సేవలు లేక ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు తప్పేవి కావు. ప్రస్తుతం పీహెచ్‌సీల్లోనే సీబీపీ, ఆర్‌బీఎస్, థైరాయిడ్ టెస్ట్, ఎల్ఎఫ్‌టీ, కేఎఫ్‌టీ, సీయూపీ(ప్రోటీన్ యూరియా) వంటి అధునాతనమైన 133 టెస్టులు అందుబాటులో ఉండటంతో వారి ఇక్కట్లు తప్పాయి. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రతీ సోమవారం వైద్య పరీక్షలు, మంగళవారం గర్భిణులకు స్కానింగ్ సేవలు నిర్వహిస్తున్నారు.

ఉచితంగా 102 వాహనం

గ్రామాల నుంచి గర్భిణులు, బాలింతల కోసం పీహెచ్‌సీలకు రావడానికి ఉచితంగా 102 వాహనాలు అందుబాటులో ఉంచారు. ప్రతీ సోమవారం సబ్‌సెంటర్ల వారీగా వారిని పీహెచ్‌సీకి తీసుకువస్తారు. వారికి అవసరమయ్యే పరీక్షలు నిర్వహించి, మందులు అందిస్తారు. వైద్య పరీక్షల్లో ఏమైన అసాధారణ ఫలితాలు కనిపిస్తే వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కి రెఫర్ చేసి, వైద్యసేవలందిస్తారు.

ఉచిత స్కానింగ్ సేవలు

మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రతీ మంగళవారం ఉచితంగా స్కానింగ్ సేవలు అందిస్తోంది. రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు స్కానింగ్ నిర్వహించి, పిండం స్థితిగతులు, పెరుగుదల, లోపాలు, ఇతరాత్ర సమస్యలను గురించి వివరిస్తారు. పిండం ఎదుగుదలలో ఏదైన సమస్య కనిపిస్తే, వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కి తరలించి, అవసరమైన చికిత్సలు సైతం అందజేస్తుండటంతో గర్భిణులు పెద్ద ఎత్తున స్కానింగ్ సేవలు సద్వినియోగం చేసుకుంటున్నారు. మధ్యాహ్నం పోషకాహారంతో కూడిన భోజనం అందించడం జరుగుతోంది.



పరీక్షలు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ నైనతా

సద్వినియోగం చేసుకోవాలి

మొత్తం 184 మంది గర్భిణులు, బాలింతలు పరీక్షలు కోసం ప్రతీవారం ఇక్కడకు వస్తుంటారు. వారికి అన్ని పరీక్షలు, స్కానింగ్ సేవలు ఉచితంగా అందుతున్నాయి. 102 వాహనంలో వారిని ఇంటి నుంచి తీసుకొచ్చి పరీక్షలు అనంతరం క్షేమంగా ఇంటికి పంపిస్తున్నాం.

– డా. నైనతా, మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ, జైనథ్

కుల గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

ఆదిలాబాద్‌రూరల్: పట్టణ మేరు కుల గణన తర్వాతే కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తామని అడహక్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్నావార్ రాజు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం మేరు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి అభిప్రాయం మేరకు కుల,గణన అనంతరమే ఎన్నికలు నిర్వహించేందుకు తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ విషయాన్ని మేరు కులస్తులు గమనించాలని కోరారు.

మాంగ్ కులస్తులకు పథకాలు అందేలా చూడాలి

గుడిహత్నూర్: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను మాంగ్ కులస్తులకు అందేలా చూడాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు గైక్వాడ్ తులసీదాస్ మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాల్లో ఒకటైన మాంగ్ కులస్తులు నేటికి వెనుకబాటులో ఉన్నారని తెలిపారు. శ్రమను నమ్ముకుని జీవిస్తున్న వీరికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని తీర్మానం చేశారు. వారికి ధ్రువీకరణ పత్రాలు మండల కేంద్రాల్లో అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సంఘ పెద్ద దత్తారావ్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు గాడేకర్ పరుశురాం, మోహితే దత్తా, గాడేకర్ రామేశ్వర్, గాడేకర్ చంద్రభాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాయ్ కాంబ్లే గోవింద్, రాష్ట్ర కోశాధికారి కుషాల్‌రావ్, మండల అధ్యక్షుడు జీకే జలంధర్, నాయకులు జాదవ్ సంభాజి, ఓం ప్రకాశ్, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి



గ్రామస్తులతో మాట్లాడుతున్న అనిల్ జాదవ్

ఇచ్చోడ: సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఇచ్చోడ మండలంలోని అడెగామ (కె) గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో గ్రామాలు ప్రగతిపథంలో నడుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాండురంగ్, ఉప సర్పంచ్ శిరీష్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు శివారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ముక్ర ఎంపీటీసీ జి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

నేరడిగొండ: అనిల్ జాదవ్‌ను మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నేరడిగొండ క్రికెట్ క్లబ్ (ఎన్‌సీసీ) సభ్యులు ఆదివారం సన్మానించారు. శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఖబ్రస్తాన్ ప్రహరీ ప్రారంభం

బోథ్: మండలకేంద్రంలో రూ.8 లక్షల 50వేలతో నిర్మించిన ఖబ్రస్తాన్ ప్రహరీని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ తుల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సురేందర్యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతంరెడ్డి, ఎంపీటీసీ షేక్ రజియా బేగం, ఆత్మ చైర్మన్ సుభాష్, లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు జహీర్ పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

బోథ్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ధన్నూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ కుంట రాములు, గంగారెడ్డి, బోథ్‌కు చెందిన రవితేజ, పార్టీల యువకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, తిరుమల గౌడ్, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతంరెడ్డి, ఆత్మ చైర్మన్ సుభాష్, ఎంపీటీసీ సునీత రోహిదాష్, గుర్రాల తండా ఎంపీటీసీ మహేందర్, ఎంపీటీసీ సుభాష్, డా స్వామి, ఇచ్చోడ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాండురంగ్, బోథ్ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్, లింగారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆయిల్ డబ్బాల దొంగ రిమాండ్

ఆదిలాబాద్‌టౌన్: ఆయిల్ డబ్బాల దొంగతనానికి పాల్పడిన రిక్షాకాలనీకి చెందిన లంక రాజును ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని భుక్తాపూర్ ప్రాంతంలో పార్కింగ్ చేసి ఉన్న ఐచర్ వాహనంలోని ఆయిల్ ప్యాకెట్ల డబ్బాలను ఎత్తుకెళ్లిన రాజును రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు వివరించారు.

'పార్టీల నాయకత్వం అప్పగించాలి'

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్రంలో అణగారిన వర్గాలకు అన్ని పార్టీల నాయకత్వం అప్పగించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేశ్ మహారాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో 7 శాతం లేని అగ్రకులాలకు 7 పార్టీల నాయకత్వమా అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు శాతం లేని అగ్రకుల పార్టీలు అధినాయకత్వం వాళ్ల చేతుల్లో పెట్టుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వీరి విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌక్‌లో ధర్నా, దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కోకన్వీనర్ రవికాంత్ పాల్గొన్నారు.

బజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడిగా సంతోష్‌సింగ్

ఆదిలాబాద్: బజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడిగా సంతోష్ సింగ్ ఠాకూర్ నియమించినట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బోండ్ల నారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. నాయకులు కృష్ణ గోపి, నరేశ్, రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు బైక్ ర్యాలీ

ఎదులాపురం: తెలంగాణ 75వ రైతంగ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఎదుట చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి ఈ ర్యాలీని ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.